



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
ఫిబ్రవరి 7, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-




## 12 వరకు కేటీఆర్ అరెస్టు వద్దు

మహదేవ్‌పూర్ పోలీసులకు హైకోర్టు ఆదేశం


'మేడిగడ్డ'పై డ్రోన్ ఎగరేసిన కేసులో ఊరట

## మండలి ఎన్నికలకు బీఆర్ఎస్ దూరం!

పోటీపై పార్టీ నేతల ప్రతిపాదనను తిరస్కరించిన కేసీఆర్

అధికారికంగా ఎవరికీ మద్దతు ఇవ్వరాదని నిర్ణయం



## అన్ని వర్గాల సంతృప్తే మా లక్ష్యం

- ప్రభుత్వాన్ని నడుపుతున్న విధానం ఇదే.. కాంగ్రెస్ హయాంలో అన్నీ బుజ్జగింపు నిర్ణయాలే
- అంబేడ్కర్ అంటే కాంగ్రెసకు గౌరవం లేదు: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ (అందరితో కలిసి.. అందరి అభివృద్ధి కోసం) సిద్ధాంతమే తమ ప్రభుత్వాన్ని నడిపిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. పేదలు, మధ్యతరగతి, కొత్తగా మధ్యతరగతిలో చేరుతున్న వారి సంక్షేమం కోసం సర్కారు పని చేస్తోందన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు

2లో



# గీత దాటితే వేటే!

ఏదైనా ఉంటే వచ్చి కలవండి.. డిన్నర్ మీటింగ్‌లు వద్దు

సీఎల్పీ సమావేశంలో స్పష్టం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి

జీ-23 సమావేశాలు పెడితే గులాం నబీ ఆజాద్‌నే క్షమించలేదు

ఏదైనా ఉంటే రాష్ట్ర నాయకత్వాన్ని కలవండి.. లేదనుకుంటే ఖర్గే దగ్గరికి వెళ్లండి

ఏడాదిలో ఎన్ని చేసినా ప్రజల్లోకి వెళ్లలేకపోయాం

ఇప్పటికైనా అందరం ఒక లైన్ మీద ఉండి పనిచేయాలి...

కులగణన, ఎస్సీ వర్గీకరణను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

సూర్యాపేట, మెదక్‌లలో భారీ బహిరంగ సభలు పెడతామని వెల్లడి

అందరూ సమన్వయంతో పనిచేయాలి: మున్షీ

ప్రభుత్వం నిధులు విడుదల చేస్తే నియోజక వర్గాల్లో పనులవుతాయన్న ఎమ్మెల్యేలు

హైదరాబాద్: "ఏ స్థాయి నాయకుడైనా పార్టీ లైన్‌లో ఉండాల్సిందే. గీత దాటితే కఠిన చర్యలు తప్పవు. డిన్నర్ మీటింగ్‌ల పేరుతో ఎమ్మెల్యేలు ఎలాంటి ప్రత్యేక సమావేశాలు పెట్టుకోవద్దు. గతంలో గులాం నబీ ఆజాద్ వంటి 23 మంది కీలక నేతలు జీ-23 పేరుతో ప్రత్యేకంగా సమావేశమైతే పార్టీ క్షమించలేదన్న విషయాన్ని మర్చిపోవద్దు.."అని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నేతలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేసినట్టు తెలిసింది. ఏదైనా ఉంటే తనను, పార్టీ సీనియర్ నేతలను కలవాలని.. అవసరమైతే పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దగ్గరికి వెళ్లాలని, డిన్నర్ మీటింగ్‌ల వంటివాటికి కాదని పేర్కొన్నట్టు సమాచారం. గురువారం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీహెచ్‌ఆర్‌డీ)లో కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశం జరిగింది. సుమారు ఐదుగంటల పాటు



## భాషపై ఆర్ఎస్ఎస్ దాడి

- రాహుల్‌గాంధీ, అఖిలేశ్ ధ్వజం
- యూజీసీ ముసాయిదా నిబంధనలపై ఆగ్రహం
- జంతర్‌మంతర్ వద్ద డీఎంకే నిరసనకు హాజరు

న్యూఢిల్లీ, చరిత్రను తుడిచిపెట్టేందుకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) నిరంతరం ప్రయత్నిస్తోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, సమాజ్‌వాదీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఆరోపించారు. నియామక, పదోన్నతులకు సంబంధించి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) రూపొందించిన ముసాయిదా నిబంధనలకు వ్యతిరేకంగా డీఎంకే విద్యార్థి విభాగం గురువారమిక్కడ జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన నిరసనలో వారిద్దరూ పాల్గొన్నారు. 'ఈ దేశంలోని అన్ని చరిత్రలు, సంస్కృతులు, సంప్రదాయాలను నిర్మూలించడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని కొద్దికాలంగా నేను

- మిగతా 2వ పేజీలో

## రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని, హక్కులను హరిస్తే ఊరుకోం

- ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారు
- యూజీసీ నూతన నిబంధనలు సమాఖ్య స్ఫూర్తికి విఘాతం
- ఢిల్లీలో మీడియాతో కేటీఆర్ ధర్మేంద్ర ప్రధాన్, గడ్కరీతో భేటీ





## కులగణన సర్వే వివరాలను కెసి వేణుగోపాల్‌కు అందజేశాం

::: డిప్యూటీ సీఎం భట్టి

## దరఖాస్తుల పేరిట సర్కారు దగా

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పాలిట భస్మాసుర హస్తం: హరీశ్



## మేలో రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ

(మొదటి పేజీ తరువాయి)

దిగువ మధ్యతరగతి తల్లిదండ్రులు పిల్లలను చదివించలేక ఒకరు లేదా ఇద్దరికే పరిమితమవుతున్నారని, ఎంతమంది పిల్లలున్నా ప్రభుత్వం చదివిస్తుందన్న భరోసా వారికి తల్లికి వందనం ఇస్తుందన్నారు.

**విద్యార్థులకు నాణ్యమైన బియ్యం**

సంక్షేమ వసతి గృహాలకు, మధ్యాహ్న భోజన పథకానికి ఇస్తున్న బియ్యం నాసిరకంగా ఉందని మానవ వనరుల శాఖ మంత్రి లోకేశ్ కేబినెట్‌లో ప్రస్తావించారు. దీన్ని మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని, త్వరలో నాణ్యమైన బీపీటీ బియ్యాన్ని అందిస్తామని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు.

**మళ్లీ ఆర్డీవోలకే అధికారం**

రెవెన్యూ సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేయడానికి ఏం చేయాలన్న దానిపై కేబినెట్‌లో చర్చ జరిగింది. గతంలో ఆర్డీవో స్థాయిలోనే అప్పీల్ చేసుకునే అధికారం ఉండేదని, వైసీపీ హయాంలో ఆర్డీవోను పక్కన పెట్టి డీఆర్వోకు ఆ బాధ్యతలు అప్పగించారని, డీఆర్వోలపై పనిఒత్తిడి కారణంగా రెవెన్యూ ఫైళ్లు భారీగా పేరుకుపోతున్నాయని అభిప్రాయపడ్డారు. గతంలో మాదిరి ఆర్డీవోకే అప్పీల్ చేసుకునే అధికారాన్ని కట్టబెట్టాలని నిర్ణయించారు.

## బటన్ నొక్కితే కమీషన్లు రావు

(మొదటి పేజీ తరువాయి)

నొక్కలేకపోతున్నాడు' అని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం మీడియా అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం అమ్మకాలు అత్యంత పారదర్శకంగా జరిగినా, అక్రమాలు జరిగినట్లు సృష్టించి.. దానితో ఎలాంటి సంబంధం లేని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ పక్ష నాయకుడు ఎంపీ మిథున్‌రెడ్డిని సీఎం చంద్రబాబు ఏదో రకంగా కేసులో ఇరికించాలని చూస్తున్నారని మండిపడ్డారు. 'మా ప్రభుత్వ హయాంలో వాల్యూమ్స్ తగ్గాయి.. రేట్లు షాక్ కొట్టేలా ట్యాక్స్‌లు పెంచాం. ఇందుకు కమీషన్లు ఇస్తారా? లేక వాల్యూమ్స్ పెంచి, రేట్లు పెంచారు కాబట్టి చంద్రబాబుకు కమీషన్లు ఇచ్చారా? చంద్రబాబుకు కమీషన్లు ఇచ్చారని ఈనాడు రాస్తుందా?' అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు.

**లేనిది ఉన్నట్టుగా చెబితే పెట్టుబడులు వస్తాయా?**

పెట్టుబడులు రావాలంటే.. రాష్ట్రం కోసం గొప్పగా చెప్పడం మొదలు పెట్టాలి. నువ్వంతట నువ్వే రాష్ట్రంలో లేని పరిస్థితులు ఉన్నట్టుగా, నెగిటివ్‌గా చెప్పడం మొదలు పెడితే ఏ విధంగా కాన్ఫిడెన్స్ ఇస్తావ్? దావోస్ నుంచి నీతి ఆయోగ్ దాకా చంద్రబాబు స్టేట్‌మెంట్లు చూడండి. రాష్ట్రంలో లేని పరిస్థితులు ఉన్నట్టుగా దుష్ప్రచారం చేస్తున్నారు. పెట్టుబడులను ఆకర్షించేలా చంద్రబాబు ఏ చర్యలు తీసుకుంటున్నారు? జిందాల్ వంటి సంస్థలు వస్తుంటే వాళ్లపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేసి పంపించేశాడు. వాళ్లు పది మందికి చెప్పరా? జిందాల్ లాంటి వాళ్లకే ఈ పరిస్థితి ఉంటే.. మిగిలిన వాళ్లెందుకు వస్తారు? ఇలాంటప్పుడు ఏ పరిశ్రమైనా ఎందుకు వస్తుంది? అసెంబ్లీ సమావేశాలు మేం ఎందుకు బహిష్కరిస్తున్నామనే దానికి స్పీకర్‌ను అడిగితే బాగుంటుంది. అందుకే మీడియా ద్వారా ప్రజల గొంతుక విన్పిస్తున్నాం. సూపర్ సిక్స్‌లు లేవు.. సూపర్ సెవన్‌లు లేవు.. చెప్పేవన్నీ అబద్ధాలు, చేసేవన్నీ మోసాలు. వైఎస్సార్‌సీపీ-2 పాలన కార్యకర్తలకు భరోసాగా ఉంటుందని కచ్చితంగా చెప్పగలుగుతాను. రాజకీయాల్లో ఉన్నప్పుడు విశ్వసనీయత, వ్యక్తిత్వం ప్రధానం. కష్టకాలం ఎల్లకాలం ఉండదు. ఓపిక ఉండాలి. జిల్లాల పర్యటనకు ఇంకా సమయం ఉంది.

## భాషపై ఆర్ఎస్ఎస్ దాడి

(మొదటి పేజీ తరువాయి)

చెబుతూ వస్తున్నాను. రాజ్యాంగంపై వారు దాడిచేస్తున్నారు. దేశం మీద ఒకటే చరిత్ర, ఒకటే సంప్రదాయం, ఒకే భాష, ఆలోచనను రుద్దాలని అనుకుంటున్నారు. తమ ఎజెండాను ముందుకు తీసుకెళ్లడానికి విద్యావ్యవస్థ ద్వారా ప్రయత్నాలు చేస్తున్నారు. తమిళ ప్రజలకు నిర్దిష్ట చరిత్ర, భాష, సంప్రదాయాలు ఉన్నాయి. పోరాటాల చరిత్ర కూడా ఉంది. యూజీసీ నిబంధనలు మార్చడం ద్వారా ఆర్ఎస్ఎస్ తన ఆధిపత్యాన్ని రుద్దాలనుకోవడం.. వారిని, ఇతర రాష్ట్రాలను అవమానించడమే' అని అన్నారు. జాతీయ విద్యావిధానాని(ఎన్ఈపీ)కి తాను వ్యతిరేకమని అఖిలేశ్ స్పష్టంచేశారు. రాష్ట్రప్రభుత్వాల అధికారాలన్నీ లాక్కోవాలని మోదీ ప్రభుత్వం చూస్తోందని ధ్వజమెత్తారు. కాగా, ప్రగతిశీల విద్యానిబంధనలను ప్రతిపక్షాలు వక్రీకరించి.. లేనిపోని ము ప్పును ఊహిస్తున్నాయని కేంద్ర విద్యామం త్రి ధర్మేంద్ర ప్రధాన్ విమర్శించారు. యూజీసీ ముసాయిదా నిబంధనలు,హద్దులను విస్తృతం చేయడానికే తప్ప కుదించడానికి కాదన్నారు.

## మేలో రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ

(మొదటి పేజీ తరువాయి)

దిగువ మధ్యతరగతి తల్లిదండ్రులు పిల్లలను చదివించలేక ఒకరు లేదా ఇద్దరికే పరిమితమవుతున్నారని, ఎంతమంది పిల్లలున్నా ప్రభుత్వం చదివిస్తుందన్న భరోసా వారికి తల్లికి వందనం ఇస్తుందన్నారు.

**విద్యార్థులకు నాణ్యమైన బియ్యం**

సంక్షేమ వసతి గృహాలకు, మధ్యాహ్న భోజన పథకానికి ఇస్తున్న బియ్యం నాసిరకంగా ఉందని మానవ వనరుల శాఖ మంత్రి లోకేశ్ కేబినెట్‌లో ప్రస్తావించారు. దీన్ని మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని, త్వరలో నాణ్యమైన బీపీటీ బియ్యాన్ని అందిస్తామని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు.

**మళ్లీ ఆర్డీవోలకే అధికారం**

రెవెన్యూ సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేయడానికి ఏం చేయాలన్న దానిపై కేబినెట్‌లో చర్చ జరిగింది. గతంలో ఆర్డీవో స్థాయిలోనే అప్పీల్ చేసుకునే అధికారం ఉండేదని, వైసీపీ హయాంలో ఆర్డీవోను పక్కన పెట్టి డీఆర్వోకు ఆ బాధ్యతలు అప్పగించారని, డీఆర్వోలపై పనిఒత్తిడి కారణంగా రెవెన్యూ ఫైళ్లు భారీగా పేరుకుపోతున్నాయని అభిప్రాయపడ్డారు. గతంలో మాదిరి ఆర్డీవోకే అప్పీల్ చేసుకునే అధికారాన్ని కట్టబెట్టాలని నిర్ణయించారు.

# అన్ని వర్గాల సంతృప్తే మా లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు బదులిస్తూ మోదీ గురువారం రాజ్యసభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెసపై విమర్శలు కురిపించారు. 'దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆరు దశాబ్దాలపాటు కాంగ్రెస్ పాలనలో బుజ్జగింపు విధానాలే నడిచాయి. కొందరికి మాత్రమే ఇవ్వటం.. మిగిలినవారికి నిరాకరించటం అనే విధంగా పాలన నడిచింది. 2014 తర్వాత ఈ పద్ధ తి మారింది. బుజ్జగింపు విధానాల మీద కాకుండా.. అందరి సంతృప్తే లక్ష్యంగా పాలన మొదలైంది. వనరులను సమర్థంగా ఉపయోగించుకోవటం, ఏ ఒక్కరినీ వదిలిపెట్టకుండా అందరికీ పథకాలను చేరువ చేయటంపైనే దృష్టి పెట్టాం. ఈ విధంగా ప్రతీ స్థాయిలో సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ విధానాన్ని అమలుపరిచాం. దాని ఫలితాలు ప్రస్తుతం చూస్తున్నాం. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చాం' అని మోదీ తెలిపారు.

**ఓబీసీ ఎంపీల డిమాండ్‌ను పట్టించుకోలేదు**

ఓబీసీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని పార్టీలకు అతీతంగా ఓబీసీ ఎంపీలు 3 దశాబ్దాలపాటు డిమాండ్



చేసినా.. నాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు అంగీకరించలేదని ప్రధాని గుర్తు చేశారు. కానీ, తాము ఓబీసీ కమిషన్‌ను ఏరాటు చేయటమేగాక రాజ్యాంగబద్ధతను కల్పించామన్నారు. దేశంలో రిజర్వేషన్ సమస్య ఎప్పుడు ముందుకొచ్చినా సమాజంలో అశాంతికి కారణమయ్యేదని, కానీ, తాము ఎవరి కోటానూ తగ్గించకుండా ఆర్థికంగా వెనుకబడిన (ఈబీసీ) వర్గాలకు 10% రిజర్వేషన్ కల్పించామని పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ సామాజికవర్గాలు కూడా స్వాగతించాయని మోదీ చెప్పారు. అంబేద్కర్‌ను కాంగ్రెస్ గౌరవించలేదని, వారి పాలనలో ఆయనకు భారతరత్న ఇవ్వలేదని, ఇప్పుడు మాత్రం తప్పనిసరి పరిస్థితుల్లో జైభీం అని నినదిస్తోందన్నారు.

**మజ్రూ సుల్తాన్‌పురిని అరెస్టు చేయించారు**

ఎమర్జెన్సీకి అనుకూలంగా మాట్లాడనందుకు బాలీవుడ్ హీరో దేవానంద్ సినిమాలను నాటి కాంగ్రెస్ ప్రభుత్వం దూరదర్శన్‌లో ప్రదర్శించకుండా నిషేధించిందని, గాయకుడు కిశోర్‌కుమార్ పాటలపైనా ఇలాగే ఆంక్షలు విధించిందని మోదీ పేర్కొన్నారు. నిరసనల్లో పాల్గొన్నందుకు ప్రముఖ కవి మజ్రూ సుల్తాన్‌పురి, నటుడు బల్‌రాజ్ సాహ్నిలను కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టు చేయించిందని తెలిపారు.

# ఏదైనా ఉంటే వచ్చి కలవండి.. డిన్నర్ మీటింగ్‌లు

హైదరాబాద్: "ఏ స్థాయి నాయకుడైనా పార్టీ లైన్‌లో ఉండాల్సిందే. గీత దాటితే కఠిన చర్యలు తప్పవు. డిన్నర్ మీటింగ్‌ల పేరుతో ఎమ్మెల్యేలు ఎలాంటి ప్రత్యేక సమావేశాలు పెట్టుకోవద్దు. గతంలో గులాం నబీ ఆజాద్ వంటి 23 మంది కీలక నేతలు జీ%-%23 పేరుతో ప్రత్యేకంగా సమావేశమైతే పార్టీ క్షమించలేదన్న విషయాన్ని మర్చిపోవద్దు.."అని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నేతలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేసినట్టు తెలిసింది. ఏదైనా ఉంటే తనను, పార్టీ సీనియర్ నేతలను కలవాలని.. అవసరమైతే పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దగ్గరికి వెళ్లాలని, డిన్నర్ మీటింగ్‌ల వంటివాటికి కాదని పేర్కొన్నట్టు సమాచారం. గురువారం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీహెచ్ఆర్‌డీ)లో కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశం జరిగింది. సుమారు ఐదుగంటల పాటు కొనసాగిన ఈ సమావేశంలో సీఎంతోపాటు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సహా మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలు, కులగణన, ఎస్సీ వర్గీకరణ, ఎమ్మెల్యేల ప్రత్యేక సమావేశాలు తదితర అంశాలపై చర్చించారు. పార్టీ కోసం అందరం కలసికట్టుగా పనిచేసుకుంటూ ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ స్పష్టం చేశారు. "నేను ఫ్రెండ్లీ సీఎంను.. నా దగ్గరకు ఎమ్మెల్యేలు ఎప్పుడైనా రావచ్చు. సాధ్యమైనంత వరకు చేసి పెడతా. సాధ్యం కాని పనులు చేయలేం. కొందరు మా దగ్గరకు వచ్చి పనులు కాకపోతే.. మళ్లీ మీతో కలసి వస్తున్నారు. అలాంటప్పుడు పనులు చేయలేదని బాధపడాల్సిన అవసరం లేదు. మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు క్యారెక్టర్ కాపాడుకోవాలి. పైరవీలు చేసి ప్రజల్లో, అధికారుల్లో చులకన కావద్దు. తొలిసారి గెలిచినవారు రెండోసారి గెలవడం చాలా కష్టం. మన పనితీరే రెండోసారి గెలిపిస్తుంది. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి.." అని పేర్కొన్నట్టు తెలిసింది.

**డిన్నర్ మీటింగ్‌లు వద్దు..**

ఎమ్మెల్యేలు మామూలుగానే భోజనం చేయాలని డిన్నర్‌కు కలిసి ఉండవచ్చని, కానీ ప్రత్యర్థులు ఈ విషయాన్ని చిలువలు పలువలుగా ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ పేర్కొన్నట్టు సమాచారం. "మన గురించి మాట్లాడుకునే ఆస్కారం ఎదుటివారికి ఇవ్వొద్దు. జీ%-%23 పేరుతో గులాం నబీ ఆజాద్ వంటి వారు మీటింగ్‌లు పెడితేనే పార్టీ సహించలేదు. ఇంకోసారి ఇలాంటి డిన్నర్ మీటింగులు పెట్టుకోకపోవడమే మంచిది. నేను పని చేయలేదని ఎవరైనా సీరియస్‌గా భావిస్తే నేరుగా ఏఐసీసీ దగ్గరికి వెళ్లొచ్చు, చెప్పొచ్చు.



అవసరమైతే ఖర్గే అపాయింట్‌మెంట్ నేనే ఇప్పిస్తా.." అని సూచించినట్టు తెలిసింది. మహిళలకు ఉచిత ప్రయాణం నుంచి ఉద్యోగాల భర్తీ వరకు అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశామని, కుల గణన, ఎస్సీ వర్గీకరణ చేపట్టామని.. అయినా ప్రజల్లోకి పూర్తిస్థాయిలో వెళ్లలేకపోయామని సీఎం రేవంత్ వ్యాఖ్యానించినట్టు తెలిసింది. ఇప్పటికైనా ఎమ్మెల్యేలు ఈ అంశాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అందరం ఒక లైన్ మీద ఉండి పనిచేయాలని స్పష్టం చేసినట్టు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికలకు పది, పదిహేను రోజుల్లోనే నోటిఫికేషన్ రావచ్చని, కేబినెట్‌లో నిర్ణయం తీసుకుంటామని.. అప్పటివరకు ఎన్నికలు ఎప్పుడు వస్తాయనిగానీ, షెడ్యూల్ గురించిగానీ ఎవరూ మాట్లాడవద్దని సూచించినట్టు తెలిసింది.

## రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని, హక్కులను హరిస్తే ఊరుకోం



న్యూఢిల్లీ,: ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు తప్పదని, తెలంగాణలో ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పారు. పార్లమెంట్ ఎదుట విజయ్ చౌక్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఇటీవలే సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిందని, వారికి నోటీసులు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు పడేలా సుప్రీంకోర్టులో కొట్లాడతామన్నారు. అంతకుముందు ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీలతో కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం సమావేశమైంది. సిరిసిల్ల వరకు నిర్మాణమవుతున్న జాతీయ రహదారి 365-బీని వేములవాడ నుంచి కోరుట్ల వరకు విస్తరించాలని గడ్కరీని కోరామన్నారు. మిడ్ మానేరు మీదుగా రోడ్ కమ్ రైల్ బ్రిడ్జిను ఏర్పాటు చేసి వేములవాడ మీదుగా కోరుట్లలో జాతీయ రహదారి 63ని దానితో అనుసంధానం చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీలను గవర్నర్ల రూపంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా తన అధీనంలోకి తీసుకోవడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీ వీసీల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీల బాధ్యతను గవర్నర్లకు అప్పగించడం సరికాదన్నారు. దేశంలో రాష్ట్రాల హక్కులను హరిస్తూ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిబంధనలు తెస్తే సహించేది లేదన్నారు. యూజీసీ నిబంధనల్లో మార్పులపై బీఆర్ఎస్ నేతృత్వంలోని ఆరు పేజీలతో కూడిన విద్యారంగ నిపుణుల సలహాలు, సూచనలను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు కేటీఆర్ అందజేశారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి హక్కులకు భంగం వాటిల్లకుండా యూజీసీ నూతన నిబంధనలు రూపొందించాలని కేటీఆర్ కోరారు. కేంద్రమంత్రులను కలిసిన బీఆర్ఎస్ బృందంలో ఎంపీలు సురేష్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డి, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సంజయ్ కుమార్ తదితరులున్నారు.

రాష్ట్ర సచివాలయంలోనే కాక గ్రామ సచివాలయాల్లో కూడా పాలన పడకేసిందని, ప్రజల కష్టాలు తీరేదెలాగంటూ కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన పల్లె ప్రజలకు కష్టాలు తెచ్చిందన్నారు. సీఎం ఇప్పటికైనా మొద్దునిద్ర వీడాలని, గ్రామాల్లో సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు.

## తలసేమియా బాధితులకు బాసటగా నారా భువనేశ్వరీ

(మొదటి పేజీ తరువాయి)

దర్శకుడు తమన్ ఆధ్వర్యంలో ఈ మ్యూజికల్ నైట్ జరగనుంది. విజయవాడలో గురువారం విలేకరుల సమావేశంలో కార్యక్రమాల వివరాలను భువనేశ్వరి, తమన్ వివరించారు. తలసేమియా బాధితులు శ్వాస తీసుకోడానికి కూడా ఇబ్బంది పడతారని, వారి కోసమే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. తమన్ కూడా ఒక్క నిమిషం ఆలోచించకుండా వెంటనే మ్యూజికల్ నైట్ కి వస్తా అన్నారని, తమన్ ఈ షో ఫ్రీ గా చేస్తా అని గొప్ప హృదయంతో చెప్పారని భువనేశ్వరీ తెలిపారు. కార్యక్రమానికి అతిథులుగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ హాజరవుతున్నారని చెప్పారు. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మాట్లాడుతూ, తాను ఈ షో చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద కార్యక్రమం తనకు అప్పగించారని అన్నారు.ఈ షో ద్వారా వచ్చే ప్రతి రూపాయి తలసేమియా భాదితులకు వెళ్తుందని ఆయన స్పష్టం చేశారు.

## కులగణన సర్వే వివరాలను కెసి వేణుగోపాల్‌కు అందజేశాం : డిప్యూటీ సీఎం భట్టి



వేణుగోపాల్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో సీఎం రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం భట్టి వక్‌మార్క, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్, దీపదాస్ మున్షీ పాల్గొన్నారు. అయితే ఈ భేటీ అనంతరం.. సమావేశంలో చర్చించిన అంశాలను మీడియాకు వివరించారు భట్టి. కులాల గణనతోపాటు ఎస్సీ వర్గీకరణ, పీసీసీ కార్యవర్గం కూర్పు, మంత్రివర్గ విస్తరణ, స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించనున్నారు. రాహుల్ గాంధీ కోరిక మేరకే రాష్ట్రంలో కుల గణన చేపట్టామని చెప్పారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేలో దాదాపు లక్షలాది మంది సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కుల గణన సర్వే వివరాలను కెసి వేణుగోపాల్‌కు అందజేశామన్నారు. తెలంగాణలో కులగణన, ఎస్సీ వర్గీకరణపై త్వరలోనే భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామన్నారు. బహిరంగ సభలపై అధిష్టానంతో చర్చించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని పథకాలను పార్టీ పెద్దలకు వివరించాం అని తెలిపారు. కులగణన, ఎస్సీ వర్గీకరణపై తెలంగాణలో జరిగే బహిరంగ సభకు రాహుల్ ను ఆహ్వానించడంపై చర్చించినట్టు వెల్లడించారు. ఇక ఈ రాత్రికి ఢిల్లీలోనే బస చేయనున్న రేవంత్ రెడ్డి బృందం.. ఢిల్లీ పర్యటనలో భాగంగా రేపు కాంగ్రెస్ నేతలతో భేటీ కానుంది.



## మృతుడు షాంపురి గణేష్ కుటుంబ సభ్యులకు బృంగి ఆస్పత్రి యజమాన్యం ఆర్థికసాయం

కల్వకుర్తి ఫిబ్రవరి 6 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామం వద్ద రోడ్డు పై ప్రమాదానికి గురై మృతి చెందిన షాంపూరి గణేష్ కుటుంబ సభ్యులకు యజమాన్యం సిబ్బంది ఆర్థిక సాయం చేశారు.గురువారం వెల్దండ మండలం కొట్ర గ్రామంలోని మృతుడి భార్య శివనీలకు 2,50,000 బృంగి ఆస్పత్రి యజమాన్యం 80,000 రూపాయలు ఆస్పత్రి సిబ్బంది ఆర్థిక సాయం చేశారు. మృతుని కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని బృంగి ఆస్పత్రి యజమాన్యం తెలిపారు అందరితో చనువుగా ఉన్న షాంపూరి గణేష్ మృతి చెందడం తీరనిలోటని వారి ఆవేదన వ్యక్తం చేశారు. చెక్కులు పంపిణీ చేసిన వారిలో బృంగి ఆస్పత్రి యజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయానికి సిమెంటును అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

కల్వకుర్తి ఫిబ్రవరి వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి మండలంలోని ఎల్లికట్ల గ్రామం శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయానికి ఇచ్చిన మాట ప్రకారం ఈ రోజు 100 బ్యాగుల సిమెంట్ ని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సిమెంట్ ని అందజేయడం జరిగింది. దేవాలయ నిర్మాణం కొరకు సిమెంట్ అందించిన ఉప్పల వెంకటేష్ కి ఎల్లికట్ల చెన్నకేశవ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లికట్ల బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు భీమయ్య, కేశవులు, రవి, స్వామి, కృష్ణ, రమేష్, శ్రీకాంత్ ,వేణు, వెంకటయ్య ,బంగారి ,శ్రీను, ఆంజనేయులు ,మల్లేష్, ప్రశాంత్, రమేష్ ,తిరుపతి, రవి ,వెంకటయ్య ,బాలయ్య, బాల చిన్నయ్య, మల్లయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన







కల్వకుర్తి ఊర్కొండ ఫిబ్రవరి వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండలం రాంరెడ్డి పల్లి గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనుల నిర్మాణానికి బీజేపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ జనార్దన్ రెడ్డి గురువారం భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలో నెలకొన్న సమస్య ల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోపాల్,గ్రామ పెద్దలు సుజ్జీ వన్ రెడ్డి ఆంజనేయులు,బ్రహ్మ చారి, వెంకటస్వామి,మాజీ ఎంపిటిసి వెంకటేష్, కౌన్సిల్ సభ్యులు లక్మరెడ్డి,బీజేపీ మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్, సుధాకర్ జే.శివశంకర్,డి.శివ కుమార్, జంగయ్య ,నరంజి నాగమల్లెష్ పర్వతాలు శివ హరిప్రసాద్ డి.శ్రీను గణేష్ యం.ఆంజనేయులు టి.గణేష్ విజేందర్ జగన్ శ్రీకాంత్ వంశి నాగేష్ బుచ్చయ్య బిరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల లింగస్వామి జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆలోచన విధానానికి అనుగుణంగా ఉచిత అంబులెన్స్ ను ప్రారంభించిన - ఉప్పల లింగస్వామి






సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 06(వార్త మిర్రర్) : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి జన్మదిన సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆలోచన విధానానికి అనుగుణంగా తన పుట్టినరోజు సందర్భంగా నారాయణపూర్ గ్రామానికి ఉచిత అంబులెన్స్ కు పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. మనం ఎంత సంపాదించం అన్నది కాకుండా మనం ఎంత మందికి అత్యా అవసరంలో ఉపోయోగపడం అనేదే ముఖ్యం అన్న నినాదంతో వారి యొక్క స్ఫూర్తి తో నారాయణపుర్ మండల కేంద్రానికి సంబంధించి గ్రామ ప్రజలకు సేవ చేయాలనే గొప్ప ఆలోచనతో ఉప్పల లింగస్వామి తన స్వంత నిధులతో నారాయణపుర్ గ్రామానికి అంబులెన్స్ అందజేయడం జరిగింది. ఉప్పల లింగస్వామి ఒక సామాన్య కుటుంబ నేపథ్యం నుండి వచ్చిన వ్యక్తి కాబట్టి సామాన్యుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికి సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తారు. రానున్న రోజుల్లో గ్రామ ప్రజల ఆశిశులతో మరింత గ్రామ అభివృద్ధికి దోహద పడుతుంది అని ఆశిస్తున్నాం. పార్టీ ఏదైనా కావొచ్చు గ్రామ అభివృద్దే మా అంతిమ లక్ష్యం మనీ ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో మందుగుల బాలకృష్ణ,జక్కలి ఐలయ్య యాదవ్, కరంటోత్ శ్రీను నాయక్, బిక్షపతి నాయక్,బుజ్జి, ముద్దంగుల నరసింహ, ఏపూరి సతీష్, కోను




రెడ్డి నరసింహ, వీరమల్ల వెంకటేష్, దోనూరి జైపాల్ రెడ్డి, బాత్క శేఖర్,రాచకొండ రమేష్,ఉప్పల వెంకటేష్,గునిగంటి రాజు,దూసరి వెంకటేష్,విడెం సాయికిషోర్,ఉప్పల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు



## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో హంపి పీఠాధిపతి ప్రత్యేక పూజలు

**శంకర్‌పల్లి: ఫిబ్రవరి 06: (వార్త మిర్రర్): శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో బుధవారం హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ హంపి విరూపాక్ష విద్యారణ్య భారతి మహాస్వామి స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు సాయిశివ పీఠాధిపతికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో టిటిడి మాజీ సభ్యుడు శివకుమార్, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.**



## నాచారం పెద్దనాలపై రెండు వంతెనలు త్వరలో పూర్తి కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్

నాచారం, ఫిబ్రవరి 6, వార్త మిర్రర్ : నాచారం పెద్దనాలపై వంతెనలను త్వరలోనే పూర్తి చేస్తామని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తెలిపారు. నాచారం పెద్దనాలపై మొత్తం 8 వంతెనలు ఉన్నాయి అన్ని వంతెనలు దాదాపు 30 సంవత్సరాల కంటే ముందు నిర్మించినవే అన్ని వంతెనలు నాలా ప్రవాహం కు అనుగుణంగా పెద్దవిగా లేకపోవడంతో నాచారంలో చిన్న వర్షం వచ్చినా లోతట్టు ప్రాంతాలలో నీళ్లు వచ్చి చేరే పరిస్థితి ఉంది. అలాంటిది 6 వంతెనలు ఇదివరకే కొత్తవి నిర్మించడం జరిగింది. మిగిలిన రెండు వంతెనలు ఒకటి పోచమ్మ టెంపుల్, అంబేద్కర్ నగర్ మరియు కార్తికేయ నగర్ మధ్యలో ఉన్నది. దాదాపుగా పూర్తి కావచ్చింది. రెండవ వంతెన భవాని నగర్ నుండి నాచారం కు వెళ్లే దారిలో అంబేద్కర్ విగ్రహం వద్ద నున్న వంతెన నిర్మాణానికి 94 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించడం జరిగింది. వంతెన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. వంతెన అలైన్మెంట్ కార్పోరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఇంజనీరింగ్ అధికారులు ఈఈ నాగేందర్, డిఈ బాలకృష్ణ లతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, మేకల ముత్యం, రెడ్డి,విట్టల్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్, భూపాల్ రెడ్డి, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి,దాసరి కర్ణ, నర్సింగ్ రావు, భాను, అశోక్, హరి ప్రసాద్, రెబల్ రాజు, షేక్ రఫీక్, ఈశ్వర్, కెప్టెన్ దానం కృష్ణ, మోహన్ రెడ్డి, నాగరాజు, హరిబాబు, సావిత్రి వర్క్ ఇన్స్పెక్టర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మన ఆలోచన ప్రధాన కార్యాలయంలో నాయి బ్రాహ్మణ కుల మేధావుల ఆత్మీయ సమ్మేళనం

నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : నాగోల్ లోని, మన ఆలోచన ప్రధాన కార్యాలయంలో,మన ఆలోచన వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు అధ్వర్యంలో జరిగిన నాయి బ్రాహ్మణ కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో సభా అధ్యక్షులు, రాపర్తి రవీందర్, గడ్డం నరసింహసార్, దొంత ఆనందం, దేవేందర్ జి ఈ సందర్భంగా మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల సమిష్టి కృషితో రాజకీయాల్లో రాణించాలని అన్నారు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నాయి బ్రాహ్మణులు ప్రతి గ్రామంలో సర్పంచ్ గా ఎంపీటీసీగా జడ్పిటిసిగా పోటీల్లో నిలవాలని తెలిపారు, రాజకీయాల్లో నాయి బ్రాహ్మణుల సత్తా చాటాలని పలువురు నాయకులు తెలిపారు, ఈ కార్యక్రమంలో రాసమళ్ళ బాలకృష్ణ, ఆమంచ అంజయ్య ఉప్పల బాలరాజు రిటైర్డ్ ఎమ్మార్వో జంపాలా రాజేశం, అందె పాటి రమేశ్ కుమార్, బాలరాజు గద్వాల, గడాల మధు, మరియు నాయి బ్రాహ్మణ, కుల మేధావులు, విద్యావేత్తలు, బీసీ ఉద్యమ కారులకు పాల్గొనడం జరిగింది. నాయి బ్రాహ్మణ కులస్తుల సమావేశం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు

## రంగారెడ్డి జిల్లా కేరమ్ అసోసియేషన్ (ఆర్ ఆర్ డిసిఏ) ఆధ్వర్యంలో నెల 15 నుండి 18 వరకు 52 వ తెలంగాణ రాష్ట్ర సీనియర్ ఇంటర్- డిస్ట్రిక్ట్ కేరమ్ టోర్నమెంట్

ఎల్బీనగర్, 6 ఫిబ్రవరి : రంగారెడ్డి జిల్లా కేరం అసోసియేషన్ ఆధ్వర్యంలో 52వ తెలంగాణ రాష్ట్ర సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ టోర్నమెంట్ క్రీడలను నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సాయి కృష్ణ వెల్లడించారు. ఈ టోర్నమెంటును ఫిబ్రవరి 15 నుండి 18 వరకు ఎల్బీనగర్, మన్సురాబాద్ డివిజన్ పరిధిలో మల్లికార్జున్ నగర్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ టోర్నమెంట్‌లో క్రింది విభాగాలు ఉంటాయి. పురుషుల సింగిల్స్, మహిళల సింగిల్స్, వెటరన్ సింగిల్స్, పురుషుల డబుల్స్, బయటి జిల్లాల నుండి వచ్చే క్రీడాకారులకు ఉచిత భోజనం మరియు ప్రాథమిక వసతి సౌకర్యం కల్పించనున్నట్లు చెప్పారు. గవర్నమెంట్ లో పాల్గొనేవారు నమోదుకు చివరి తేది ఫిబ్రవరి 11, నమోదు మరియు మరిన్ని వివరాల కోసం ( 98485 46234), (94403 07023) ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ వివరాలను సిఏటి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ & ఆర్ ఆర్ డిసిఏ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సాయికృష్ణ, వైస్ ప్రెసిడెంట్ పొగుల రాంబాబు సంయుక్తంగా ఒక ప్రకటనలో వెల్లడించారు.

## వనస్థలిపురం బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 23 న బ్రాహ్మణ వటువులకు సామూహిక ఉప నయనములు వనస్థలిపురం గురుద్వార్ రోడ్డు రామాలయంలో సామూహిక ఉపనయనాలు

ఎల్బీనగర్, 6 ఫిబ్రవరి : ఈ నెల 23 వ తేదీన ఉ 10.35 గం లకు బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ వనస్థలిపురం వారి ఆధ్వర్యములో అర్హులైన బ్రాహ్మణ వటువులకు సామూహిక ఉపనయన సంస్కారము జరుపబడునని అధ్యక్ష, కార్యదర్శులు పోచంపల్లి శ్రీధర రావు, నందిరాజు లక్ష్మీనారాయణ లు తెలిపారు . ఉపనయనములు వనస్థలిపురం గురుద్వారా ప్రక్కనున్న రామాలయంలో ఉ.8 గం ల నుండి సా. 3 గం ల వరకు జరుగుతాయని, అన్ని వేదముల బ్రాహ్మణ వటువులు ఈ కార్యక్రమములో 20 వ తేదీ లోపల పేర్లు గాయత్రి భవనంలో నమోదు చేసు కోవాలని అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చింతపల్లి మంగపతి రావు కోరారు. పూర్తి వివరములకు సంఘటన కార్యదర్శి పోగుల రాంబాబును ప్రతి రోజూ సాయత్రం 6 గం నుండి గాయత్రి భవనంలో సంప్రదించాలని, ఫోన్ నెంబర్ 6302454218 కు వాట్సాప్ మెసేజ్ పంపాలని కోరారు.

# భాగ్యనగరానికి బుల్లెట్ రైలు.. హైదరాబాద్- ముంబై మధ్య హై స్పీడ్ రైల్ కారిడార్

## దేశంలోని ప్రధాన నగరాలను బుల్లెట్ రైలుతో అనుసంధానిచ్చే భారీ ప్రాజెక్టుతో కీలక ముందడుగు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : హైదరాబాద్ వాసులు బుల్లెట్ రైలు ఎక్కే రోజులు ఎంతో దూరం లేదు, దేశంలోని ప్రధాన నగరాలను బుల్లెట్ రైలుతో అనుసంధానించే భారీ ప్రాజెక్టులో మరో కీలక అడుగు పడింది. హైదరాబాద్-ముంబై మధ్య 709 కిలోమీటర్ల మేర హై స్పీడ్ కారిడార్ నిర్మించాలని రైల్వే నిర్ణయించింది. ఈ కారిడార్ ను బెంగళూరు వరకు విస్తరించాలని భావిస్తుంది. దీంతోపాటు మైసూర్- చెన్నై మధ్య నిర్మించ తలపెట్టిన హై స్పీడ్ రైలు కారిడార్ ను కూడా హైదరాబాద్ వరకు విస్తరించాలని యోచిస్తుంది. అదే జరిగితే హైదరాబాద్ నుంచి ముంబై -చెన్నై బెంగళూరు మధ్య ప్రయాణ దూరం గంటల్లోకి తగ్గిపోతుంది. ప్రస్తుతం ముంబై అహ్మదాబాద్ మధ్య జపాన్ సంస్థ సాంకేతికత ఆర్థిక సహాయంతో హై స్పీడ్ కారిడార్ నిర్మిస్తున్నారు త్వరలో భాగ్యనగరానికి బుల్లెట్ రైలు రాక త్వరలో రాబోతుంది

# మున్సిపల్ కార్యాలయం గేటు ముందుకు చేరిన మూఢ నమ్మకాలు

## వృత్తాకారంలో పసుపు చల్లి, కొబ్బరికాయలను కొట్టిన వైనం





మిర్యాలగూడ, ఫిబ్రవరి 6:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మునిసిపల్ కార్యాలయం గేటు ముందు రోడ్డుపై గురువారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు వృత్తాకారంలో పసుపు చల్లి , కొబ్బరికాయలను కొట్టారు. దీంతో ఎన్ఎస్పీ క్యాంపు ఆవరణలోని ఈ రోడ్డుపై మార్నింగ్ చేసే వాళ్లలో ముఖ్యంగా మహిళలు, పిల్లలు భయాందోళనకు గురయ్యారు. కొద్దిరోజులుగా మూఢ నమ్మకాలతో ఎన్ఎస్పీ క్యాంపులోని రాజీవ్ స్టేడియం పడమర మూల వద్ద ఉన్న త్రిముఖ రాస్తా, ఉత్తరం వైపు ఉన్న చౌరస్తాలో మిరపకాయలు, జీడి గింజలు, పసుపు, కుంకుమలు, కొబ్బరికాయలు పడేసే వారు. మూఢ నమ్మకాలున్న వారు ఈసారి మకాం సాక్షాత్తు మున్సిపల్ కార్యాలయ గేటు ముందుకు మార్చారు, వృత్తాకారంలో పసుపు చల్లి ఆరు కొబ్బరికాయలు కొట్టారు. ఈ విషయాన్ని మున్సిపల్ అధికారులకు సమాచారం ఇవ్వగా పారిశుధ్య సిబ్బంది కూడ భయపడుతూ భయ పడుతూ ఎత్తి చెత్తా ట్రాక్టర్లో వేసుకుని వెళ్లారు. దీంతో పాదచారులు ఊపిరి పీల్చుకున్నారు. విజ్ఞానంతో అభివృద్ధి చెందిన నేటి సమాజంలో ఇంకా మూఢనమ్మకాలను పాటించడం శోచనీయం

# అంగన్వాడి భవనం పూర్తి అయిన ప్రారంభోత్సవం ఎన్నాడో

మిర్యాలగూడ ఫిబ్రవరి 6:-(వార్తమిర్రర్) : మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలో సంవత్సరం క్రితం అంగన్వాడి భవన ప్రారంభోత్సవానికి పెట్టిన శిలా ఫలకం అలాగే ఉంది, ప్రారంభం కాలేదు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఎసిడిపి నిధులు రూ.4లక్షలు, మండల పరిషత్ నిధులు రూ.3లక్షలు అప్పటి ఎంపిపి నూకల సరళహనుమంతరెడ్డిల చొరవతో భవన నిర్మాణం చేపట్టారు. నవంబర్ 2023కల్లా పూర్తి చేశారు, ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ప్రారంభించ లేదు. ఎన్నికల అనంతరం భవన ప్రారంభానికి నిర్మించిన కాంట్రాక్టర్ శిలా ఫలకం తయారుచేసి జనవరి 24, 2024న ప్రారంభించేందుకు నూతన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ను ఆహ్వానించారు. శిలాఫలకంపై నూతన ఎమ్మెల్యే బిఎల్ఆర్ పేరుతో పాటు మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, అప్పటి ఎంపిపిపి నూకల సరళహనుమంతరెడ్డి పేర్లు ఉండటం కాంగ్రెస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ప్రారంభానికి నోచుకోకుండా 14 నెలలుగా వృథాగా ఉంది. గ్రామంలోని అద్దె భవనంలో అంగన్వాడి -2 కేంద్రం భవనం పెచ్చులు ఊడి పడి పోతున్నాయని నూతన భవనంలోకి కేంద్రాన్ని మార్చాలని సామ శౌరి కోరుతున్నారు. ఈ విషయం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత దృష్టికి తీసుకెళ్లగా భవనం తమ శాఖ నిధులతో నిర్మించింది కాదని, నిర్మించిన శాఖ వారు తమ శాఖకు అప్పగిస్తే తాము ప్రారంభిస్తారని వివరించారు. అదేవిధంగా పెచ్చులుడుతున్న అద్దె భవనం నుంచి త్వరలో మరో అద్దె భవనంలోకి మారుస్తామని తెలిపారు. అయితే ఇదిలా ఉండగా నిర్మించిన కాంట్రాక్టర్ కు నిర్మాణ వ్యయం ఇంకా చెల్లించలేదని తెలిసింది.




# ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు యూరియా అమ్మితే చట్టరీత్య చర్యలు

## ఎడిఎ దేవ్ సింగ్





మిర్యాలగూడ, ఫిబ్రవరి 6:- (వార్తమిర్రర్) : మిర్యాలగూడ మండలంలోని ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం, మిర్యాలగూడ ఎన్డిసిఎంఎస్ పలు ప్రైవేట్ ఎరువుల దుకాణాలను మిర్యాలగూడ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.దేవ్ సింగ్ గురువారం సందర్శించి పరిశీలించారు. అప్పుడు వారు మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలో ప్రస్తుత రబీ సీజన్ కు గాను సహకార కేంద్రాల ద్వారా యూరియా సరఫరా టన్నులలో 4173 మెట్రిక్ టన్నులు కాగా ప్రైవేటు దుకాణాదారుల ద్వారా 1939 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు విక్రయించడం జరిగిందన్నారు. అవసరం మేరకు యూరియాను ప్రాధమిక సహకార సంఘాలు, ఎన్డిసిఎంఎస్ లలో తగినంత యూరియాను అందుబాటులో ఉంచామన్నారు ఎమ్మార్పీకి మించి యూరియాను అమ్మినట్లయితే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా డీలర్లు అధిక రెట్లకు అమ్మినట్లయితే ఫిర్యాదు చేయాలని కోరారు రైతులు యూరియా అధికంగా వాడినట్లయితే పంట తెగుళ్ళకు గురవుతుందని అగ్గి తెగులు కాండం తొలుచు పురుగు బారిన పడి పంట నష్టం జరుగుతుందని కోరారు

– వాతావరణంలో మంచు అధికంగా ఉండడం వలన పంట పొలాలు పెరుగుదల కొంచెం తక్కువగా ఉందని అలాంటి పంట పొలాలలో మల్టీ న్యూట్రియన్స్ స్ప్రే చేసుకోవాలని రైతులను సూచించారు. అధిక యూరియా వాడడం వల్ల రోగాల బారిన పడి దిగుబడి తగ్గే అవకాశం ఉందని సూచించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి దిరావత్ సైదానాయక్, ఏఈఓలు రైతులు ఉన్నారు

# ఉప్పల లింగస్వామికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాజ్ గోపాల్‌రెడ్డి



## పుట్టినరోజు కానుకగా అంబులెన్స్ ఉచిత సేవలు అందించడం సంతోషం

సంస్థాన్ నారాయణపుర్, ఫిబ్రవరి 06(వార్త మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగ స్వామికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నివాసంలో ఆయన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది, అనంతరం కేక్ కట్ చేసి ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతినిత్యం ప్రజల సేవ కోసం పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు, పుట్టినరోజు కానుకగా ప్రజలకు ఉచిత వైద్యం అందించినందుకు అలాగే గ్రామానికి అంబులెన్స్ ని బహుమతిగా ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని పొగిడారు, గ్రామ అభివృద్ధికి లక్ష్యంగా పనిచేయాలని అలాగే ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా అందుబాటులో ఉండి అభివృద్ధికి సహకరించాలని కోరారు, అన్ని విధాలుగా మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారూ. వట్టికోటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు





## మున్సిపల్ కార్మికుల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 6:-( వార్త మిర్రర్) : పెరిగిన వేతనం బకాయలు వెంటనే చెల్లించాలని మున్సిపల్ కార్మికులు గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ ప్రభుత్వం 2021 లో కార్మికులకు వేతనం పెంచిందని తెలిపారు. అప్పటి నుంచి జూన్ 2023 వరకు పెంచిన వేతనం ఇవ్వలేదని వెంటనే పెండింగ్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సబ్బులు, దుస్తులు, టవల్స్, కొబ్బరి నూనె,చెప్పులు, బూట్లు, గ్లౌజులు ఇవ్వాలన్నారు. చనిపోయిన కార్మికులకు దహన సంస్కారాలకు పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. మున్సిపల్ కార్మికుల సంఘం నాయకులు తిరుపతి రామ్మూర్తి, లక్ష్మీనారాయణ, వాడపల్లి రమేష్, సీహెచ్ వెంకన్న, కార్మికులు మోహన్ నాయక్, అబ్రహం, కళావతి, వెంకన్న, లింగయ్య, వెంకటేశ్వర్లు, నాగరాజు, రవీందర్, విజయలక్ష్మి, సుశీల, కోటయ్య, రాధా, సరోజ, లక్ష్మమ్మ, కనకయ్య పాల్గొన్నారు.

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో హంపి పీఠాధిపతి ప్రత్యేక పూజలు



శంకర్‌పల్లి: ఫిబ్రవరి 06: (వార్త మిర్రర్): శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో బుధవారం హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ హంపి విరూపాక్ష విద్యారణ్య భారతి మహాస్వామి స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు సాయిశివ పీఠాధిపతికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో టిటిడి మాజీ సభ్యుడు శివకుమార్, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.



## పోలీస్ శాఖ మిషన్ పరివర్తన్ మండల స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

మిర్యాలగూడ ఫిబ్రవరి 6:-(వార్తమిర్రర్) : పోలీసులు ఎల్లప్పుడూ హుషారుగా ఉండేందుకు గాను క్రీడా పోటీలు నిర్వహించడం సరైందని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నల్లగొండ జిల్లా పోలీసు శాఖ మిషన్ పరివర్తన్ లో భాగంగా మిర్యాలగూడ మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ పోలీసు ఇతర శాఖల్లో ఉద్యోగులకు క్రీడలు నిర్వహించడం వల్ల చురుకుదనం పెరుగుతుందన్నారు. మిర్యాలగూడ ఒన్, టూ.టౌన్, రూరల్ పోలీసు స్టేషన్ల అధికారులు, సిబ్బంది కబడ్డీ పోటీల్లో పాల్గొన్నారు. విజేతలైన జట్లకు ప్రథమ బహుమతిగా రూ,5,000లు, ద్వితీయ బహుమతి రూ. 2,500లు, తృతీయ బహుమతి రూ. 1,500లు అంద చేస్తున్నట్లు డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు తెలిపారు. కార్యక్రమంలో టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి.నాగార్జున, ఎస్ఐలు పి.లోకేశ్, సైదిరెడ్డి, హరీష్ రెడ్డి, శ్రీనివాస్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, పిఇటీలు కె.వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు.



## క్రీడలు స్నేహ సంబంధాలు పెంపొందిస్తాయి: దేవరకొండ ఏఎస్పి మౌనిక

నేరడుగొమ్ము ఫిబ్రవరి 06 వార్త మిర్రర్ : క్రీడలు స్నేహసంబంధాలను పెంపొందిస్తాయని దేవరకొండ ఏఎస్పి పి.మౌనిక అన్నారు. నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు మిషన్ పరివర్తన యువతేజం కార్యక్రమంలో భాగంగా గురువారం నేరేడుగొమ్ము మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో ఏఎస్పి పి. మౌనిక కబడ్డీ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని,యువత చెడు మార్గంలో వెళ్లకుండా క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నా అన్నారు. ప్రధానంగా యువత సక్రమ మార్గంలో ఉండేందుకు క్రీడలు ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో నేరేడుగొమ్ము ఎస్సై సతీష్, ప్రధానోపాధ్యాయుడు లాలు నాయక్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పి.ఈ.టి.శ్రీను, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడు మోసం చేసిన కేంద్ర బడ్జెట్

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ఎండీ జహంగీర్



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 06 : చౌటుప్పల్ మండల కేంద్రంలోని గురువారం రోజున కందాల రంగారెడ్డి స్మారక భవనంలో సిపిఎం చౌటుప్పల్ మండల కమిటీ సమావేశంలో పాల్గొనడం జరిగింది. తనంతరం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ జహంగీర్ మాట్లాడుతూ సామాన్యుడు మోసం చేసిన కేంద్ర బడ్జెట్,50 లక్షల కోట్లకు పైగా బడ్జెట్ లో సంపన్నులకు పెద్దపిట వేసారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ఎండీ జహంగీర్ అన్నారు. బీమా రంగంలో 100% విదేశి ప్రత్యక్ష పెట్టుబడులకు అవకాశం ఇచ్చి పూర్తిగా జీవిత బీమాను ప్రైవేటు కరణ చేశారు.ఉపాధి హామీ నిధులు 83 వేల కోట్లకు కుదించి క్రమేపి ఉపాధి హామీని ఎత్తివేసుకుంట్రా బిజెపి చేస్తుంది.వ్యవసాయ రంగానికి గతం కన్నా పదివేల కోట్లు తగ్గించారు ఎరువుల సబ్సిడీకి 11 వేల కోట్ల కోత విధించారు.దళితులకు 16% నిధులు కేటాయించాల్సి ఉండగా ఐదు శాతం కేటాయించారు గిరిజనల్ కేవలం రెండు శాతం నిధులు కేటాయించారు. మైనార్టీలకు 0.06 నిధులు కేటాయించారు తెలంగాణలో బిజెపికి ఎనిమిది మంది ఎంపీలు ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న తెలంగాణకు నిధులు రాబట్టడంలో విఫలం అయ్యారు.

**మూసి పునర్జీవం, గోదావరి జిల్లాల అనుసంధానం కోసం నయ పైసా ఇవ్వలేదు**

తెలంగాణ ప్రజలపై బిజెపి వైఖరి నిరసిస్తూ గ్రామ గ్రామాన సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతాం. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి గంగదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య, మండల కార్యవర్గ సభ్యులు తడక మోహన్, చీరిక సంజీవరెడ్డి, బోయ యాదయ్య, చింతల సుదర్శన్,మండల కమిటీ సభ్యులు పల్లె మధు కృష్ణ, ఆదిమూలం నందీశ్వర్, కొండే శ్రీశైలం,బోదాసు వెంకటేశం, మీసాల శ్రీను, చెరుకు లక్ష్మమ్మ, రోడ్డ సోని, కొంతం సుశీల, తదితరులు పాల్గొన్నారు..

# ప్రజలందరికీ సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించాలి

## నాగర్ కర్నూల్ జిల్లా
## గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్



అచ్చంపేట ఫిబ్రవరి 06 వార్త మిర్రర్ : సమాచార హక్కు చట్టం పై అందరికీ అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులకు ఉండాలని గంగాపురం రాజేందర్ అన్నారు. గురువారం నాడు అచ్చంపేట పట్టణంలో సమాచార హక్కు చట్టం రక్షణ సమితి అధ్యక్షులు సభ్యులు కలిసి ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన సమాచార హక్కు చట్టం రక్షణ సమితి న్యాయవాది గంగాపురం రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గంగాపురం రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల కొరకు ఏర్పాటు చేయబడిన వ్యవస్థను జవాబు దారితనంతో అవినీతి రహితంగా పని చేయాలంటే ప్రజలు తమ బాధ్యతను సక్రమంగా పోషించాలని అని ఆయన కోరారు.ప్రజాస్వామ్యం సక్రమంగా అమలవుతుందని ప్రజలందరికీ సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించి వారిని చైతన్య పరిచి సహ చట్టాన్ని సమర్థవంతంగా వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని సభ్యులను కోరారు. కొన్ని ప్రభుత్వాలు ఈ సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు రాష్ట్రఅధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్, రాష్ట్రఉపాధ్యక్షులు లక్ష్మణ్, రాష్ట్రప్రధాన కార్యదర్శి అజీమ్ కోశాధికారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# పొలాలకు శాశ్వత రోడ్లు నిర్మించండి

## జగిత్యాల జిల్లా అన్నదాతల విజ్ఞప్తి



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 6 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని రైతులు తన పొలంలో పండించిన పంటలు, కూరగాయలు తె%శీ%పించి, మార్కెట్ కు తరలించాలంటే అక్కడి నుంచి 2 కిలోమీటరు నడిస్తేగానీ తారు రోడ్డు రాదు. మట్టి రోడ్డు ఉంది కానీ వర్షాకాలం నడవలేని స్థితిలో రోడ్డు బురద మయం అవుద్ది. భార్యాభర్తలు, పిల్లలతో కలిసి ఆ కుటుంబం మొత్తం బస్తాలను మోసుకొని పొలంగట్లపై నడుస్తూ రోజంతా కష్టపడితేగానీ అది రోడ్డుపైకి చేరలేదు. కూరగాయలు ఒక్కటే కాదు, ధాన్యం, మొక్కజొన్నలు తదితర పంట ఉత్పత్తులను పొలం దాటించాలంటే ఇవే సమస్యలు ఎదురవుతున్నాయి. ఏ ఒక్క జిల్లా రైతు సమస్యే కాదు. రాష్ట్రంలో లక్షల మంది రైతులు పొలాల నుంచి దారులు లేక ఉన్నా బురద మార్గం లో నడువలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇట్టి సమస్యను ప్రభుత్వం గుర్తించి పరిష్కారంపై దృష్టి సారించింది. రాష్ట్రంలో తొలిసారి జాతీయ ఉపాధి హామీ పథకం కింద పొలాలకు బాటలు వేయాలని నిర్ణయించింది. ప్రతి నియోజకవర్గానికి రూ.2 కోట్ల చొప్పున మంజూరు చేయగా... పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పనులు చేయిస్తోంది. అలాగే జగిత్యాల జిల్లాలో కూడా రోడ్లు వేయించాలని రైతులు కోరుతున్నారు.

**80% పొలాలకు కాలినడకనే వెళ్లాలి...**

పంజాబ్, హరియాణా తదితర రాష్ట్రాల్లో పంట పొలాలకు దారులున్నాయి. ట్రాక్టర్లు, ట్రక్కులు, ఆటోట్రాలీలు నేరుగా అక్కడికి చేరతాయి. తెలంగాణలో 20% భూములకే బాటలు ఉండటంతో పొలాలకు ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను తీసుకెళ్లడానికి... ధాన్యం, కూరగాయలను మార్కెట్ కు తరలించడానికి అల్లాడుతున్నారు. బరువులు మోస్తూ కొన్నిసార్లు కింద పడుతూ గాయాల పాలవుతున్నారు. రైతుల మధ్య సమన్వయం ఉన్నచోట కొందరు. స్వచ్ఛందంగా బాటలు వేసుకున్నారు. ఈ సమస్యపై ప్రజాప్రతినిధులు ద్రుష్టి సారించాలని జగిత్యాల జిల్లా లో కూడా పొలాలకు శాశ్వత రోడ్లు నిర్మిచాలని అన్నదాతలు కోరుతున్నారు.

## అరబిందో లాభంలో క్షీణత

హైదరాబాద్, ఫిబ్రవరి 6: అరబిందో ఫార్మా నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను సంస్థ రూ.846 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని మాత్రమే గడించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.940 కోట్లతో పోలిస్తే 10 శాతం తగ్గినట్లు పేర్కొంది. 2023-24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో రూ.7,352 కోట్లుగా ఉన్న కంపెనీ ఆదాయం గత త్రైమాసికానికిగాను రూ.7,979 కోట్లకు ఎగబాకినట్లు బీఎస్ఈకి సమాచారం అందించింది. జొమాటో ఇకపై ఎటర్నల్ ఆన్‌లైన్ ఫుడ్, గ్రాసరీ డెలివరీ దిగ్గజం జొమాటో.. పేరు మార్చుకుంటున్నది. ఎటర్నల్‌గా మారిపోతున్నది. ఇందుకు గురువారం జొమాటో సంస్థ బోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అయితే కంపెనీ వాటాదారులు, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, సంబంధిత అధికార వర్గాలు ఆమోదించాల్సి ఉన్నది.

## జొమాటో ఇకపై ఎటర్నల్
### పేరు మార్పునకు లైన్‌క్లియర్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: ఆన్‌లైన్ ఫుడ్, గ్రాసరీ డెలివరీ దిగ్గజం జొమాటో.. పేరు మార్చుకుంటున్నది. ఎటర్నల్‌గా మారిపోతున్నది. ఇందుకు గురువారం జొమాటో సంస్థ బోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అయితే కంపెనీ వాటాదారులు, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, సంబంధిత అధికార వర్గాలు ఆమోదించాల్సి ఉన్నది. ఈ మేరకు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో జొమాటో పేర్కొన్నది. కాగా, ఫుడ్ డెలివరీ బిజినెస్ బ్రాండ్ జొమాటో యాప్ పేరు మాత్రం అదే. 'పేరు మార్పునకు మా బోర్డు అంగీకరించింది. షేర్‌హోల్డర్స్ కూడా మద్దతివ్వాలని కోరుతున్నాను. కావాల్సిన అనుమతులన్నీ వచ్చాక మా కార్పొరేట్ వెబ్‌సైట్ పేరు జొమాటో.కామ్ నుంచి ఎటర్నల్.కామ్‌గా మారిపోతుంది. మా స్టాక్ టిక్కర్‌నూ మారుస్తాం' అని జొమాటో వ్యవస్థాపక సీఈవో దీపిందర్ తెలిపారు. ఎటర్నల్‌లో జొమాటో, బ్లింకిట్, డిస్ట్రిక్ట్, హైపర్‌ప్యూర్ అనే 4 వ్యాపార విభాగాలుండనున్నాయి.

# ప్రైవేట్‌కు బ్యాటరీ స్టోరేజీ ప్లాంట్

## సొంతంగా ఏర్పాటు చేసేందుకు ముందుకురాని జెన్‌కో
## కేంద్ర సాయంతోపాటు 70 ఎకరాల జెన్‌కో స్థలాన్ని అస్మదీయులకు అప్పగించేందుకు సర్కారు కుట్ర

రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లిలో ఏర్పాటు చేయాల్సిన అతిపెద్ద బ్యాటరీ స్టోరేజీ పవర్ ప్లాంట్‌పై జెన్‌కో చేతులెత్తేసింది. (బిల్డ్-ఆపరేట్-ఓన్) పద్ధతిలో ఆ ప్లాంట్‌ను సొంతంగా ఏర్పాటు చేయాల్సిన జెన్‌కో పూర్తిగా అస్త్రసన్యాసం చేసింది. ఆ ప్లాంట్‌ను బడాబాబులకు అప్పగించించేందుకు టెండర్లను ఆహ్వానించింది. గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటును ప్రోత్సహిస్తున్న కేంద్ర ప్రభుత్వం.. ఆ ప్లాంట్ ఏర్పాటుకయ్యే రూ.600 కోట్ల అంచనా వ్యయంలో 40% మొత్తాన్ని (రూ.240 కోట్లు) వయబిలిటీ గ్యాప్ ఫండ్ (వీజీఎఫ్) కింద అందజేస్తుంది. మిగిలిన 60% మొత్తాన్ని (రూ.360 కోట్లు) జెన్‌కో పెట్టుబడిగా పెడితే సరిపోతుంది. అయినప్పటికీ కేంద్ర సాయాన్ని అందిపుచ్చుకోకుండా ఆ ప్లాంట్‌ను ప్రైవేట్‌కు కట్టబెట్టేందుకు జెన్‌కో రంగం సిద్ధం చేసింది. దీంతో కేంద్రం అందించే రూ.240 కోట్లు ప్రైవేట్ వ్యక్తులకు దక్కనున్నాయి.

**విద్యుత్తు జెన్‌కోదే.. అమ్మేదీ జెన్‌కోకే**



విచిత్రమేమిటంటే ఈ ప్లాంట్‌లో నిల్వచేసే విద్యుత్తు జెన్‌కోదే. డిమాండ్ లేనప్పుడు జెన్‌కో నుంచి తక్కువ ధరకు విద్యుత్తు కొనుగోలుచేసి ఈ ప్లాంట్‌లోని బ్యాటరీల్లో నిల్వచేస్తారు. డిమాండ్ పెరిగినప్పుడు ఆ విద్యుత్తును మళ్లీ జెన్‌కోకే విక్రయిస్తారు. ఈ ప్లాంట్ జీవితకాలాన్ని 25 ఏండ్లుగా నిర్ణయించారు. అంటే.. ఈ ప్లాంట్‌ను ఏర్పాటుచేసే ప్రైవేట్ సంస్థ 25 ఏండ్లపాటు జెన్‌కో నుంచి విద్యుత్తు కొనుగోలు చేసి, బ్యాటరీల్లో నిల్వ చేస్తుంది. ఆ విద్యుత్తునే మళ్లీ జెన్‌కోకు విక్రయించి సొమ్ము చేసుకుంటుంది. ప్రభుత్వ రంగ సంస్థ అయిన జెన్‌కో వార్షిక టర్నోవర్ రూ.15 వేలకోట్ల పైమాటే. అలాంటి సంస్థ బ్యాటరీ స్టోరేజీ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు కేవలం రూ.360 కోట్లు పెట్టుబడిగా పెట్టలేదా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. దీనిపై జెన్‌కోతోపాటు ప్రభుత్వం పునరాలోచించాలని విద్యు త్తు రంగ నిపుణులు డిమాండ్ చేస్తున్నారు.

**అస్మదీయుల కోసమేనా?**

బ్యాటరీ స్టోరేజీ పవర్ ప్లాంట్ ఏర్పాటును ప్రైవేట్ సంస్థకు అప్పగించేందుకు టెండర్లు పిలవడం వెనుక భారీ కుంభకోణం ఉన్నదని, వీజీఎఫ్‌గా సమకూరే రూ.240 కోట్లతోపాటు జెన్‌కోకు చెందిన 70 ఎకరాల స్థలాన్ని అస్మదీయులకు కట్టబెట్టేందుకు ప్రభుత్వ పెద్దలు కుట్ర చేశారని, అందుకే ఉద్దేశపూర్వకంగా జెన్‌ను తప్పించారని గుసగుసలు వినిపిస్తున్నాయి. శంకర్‌పల్లిలో గ్యాస్ ఆధారిత విద్యుత్తు ప్లాంట్ ఏర్పాటు కోసం గతంలో స్థల సేకరణ జరిపారు. కానీ, ఆ ప్లాంట్ ఏర్పాటులో ముందడుగు పడలేదు. జెన్‌కో నిర్లక్ష్యం వల్ల ఆ స్థలంలో ఇప్పటికే కొంత భాగం కబ్జాకు గురైంది. మిగిలిన స్థలంలో బ్యాటరీ స్టోరేజీ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే అదికూడా ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోతుంది. దీన్ని జెన్‌కో ఇంజినీర్లు, ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. బ్యాటరీ స్టోరేజీ పవర్ ప్లాంట్‌ను సొంతంగా జెన్‌కో నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు.



## ఘనంగా రాపర్తి గీతేష్ గౌడ్ 6 వ జన్మదిన వేడుకలు

### ఉన్నత విద్య అభ్యసించి ఉన్నతులుగా ఎదగాలని ఆశీర్వదించిన-రాపర్తి సురేష్ గౌడ్

వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : రాపర్తి సంతోష్-సాగరిక దంపతుల కుమారుడి 6 వ జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు, ఈ జన్మదిన కార్యక్రమానికి పెదనాన్న స్పూర్తి ఫౌండేషన్ చైర్మన్, స్పూర్తి విద్యాసంస్థల చైర్మన్, రాపర్తి సురేష్ గౌడ్ దంపతులు పాల్గొని. రాపర్తి గీతేష్ గౌడ్ కు చెరు కానుకలు అందించి. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా రాపర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ చదువుతోపాటు ప్రవర్తన. నడవడిక సమాజం పట్ల బాధ్యత. తల్లిదండ్రుల పట్ల గౌరవం. విద్యా బోధించే ఉపాధ్యాయుల పైన గౌరవం. తోటి విద్యార్థులు పట్ల స్నేహం సహకారాల వంటి గుణాలను పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపర్తి వారి బ్రదర్స్ కుటుంబ సభ్యులు. బంధువులు తదితరులు పాల్గొన్నారు



## విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నతులుగా ఎదగాలి

### విశ్రాంత ఎంఈఓ మోటివేషన్ స్పీకర్ గుర్రం వెంకటేశ్వర్లు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : జూనియర్ కాలేజ్ విద్యార్థుల సమావేశంలో మోటివేషన్ స్పీకర్, విశ్రాంత ఎంఈఓ గుర్రం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు చదువు మాత్రమే కాకుండా ప్రవర్తన. నడవడిక. సమాజం పట్ల బాధ్యత. తల్లిదండ్రుల పట్ల గౌరవం. విద్య బోధించే ఉపాధ్యాయుల పైన గౌరవం . తోటి విద్యార్థుల పట్ల స్నేహం సహాయ సహకారాల వంటి గుణాలను పెంపొందించుకోవాలని విద్యార్థులకు తెలిపారు గుర్రం వెంకటేశ్వర్లు. విద్యార్థులు బాధ్యతగా చదివితేనే ఉజ్వల భవిష్యత్తు కనిపిస్తుంది అన్నారు. విద్యార్థి జీవితం ఇక్కడే ప్రారంభం అవుతుందని మంచి చెడు ద్వారాలు కనిపిస్తాయని ఏ దారిలో వెళ్లాలో విద్యార్థులే నిర్ణయించుకోవాలని అన్నారు. మీ తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని మరవద్దన్నారు బాధ్యత గల విద్యార్థిగా చదువును గురువులను తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు



## అఖిల భారత కార్మిక సంఘం అధ్యక్షునిగా బందెల ఈశ్వర్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 06 : చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం లో గ్రామంలో అఖిల భారతి కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాల్లో అఖిల భారత కార్మిక సంఘం అధ్యక్షుడిగా బందెల ఈశ్వర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా ఆకుల రాజు, కోశాధికారిగా బాత రాజు రవి, తరంతరం బందెల ఈశ్వర్ మాట్లాడుతూ ప్రతి సభ్యునికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మిగతా సభ్యులను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

TATA CONSULTANCY SERVICES

## టీసీఎస్ ఉద్యోగులకు షాక్

### సీనియర్ ఉద్యోగుల వేరియబుల్ చెల్లింపుల్లో కోత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: దేశీయ ఐటీ దిగ్గజం టీసీఎస్ సీనియర్ ఉద్యోగులకు షాకిచ్చింది. డిసెంబర్ త్రైమాసికంలో సీనియర్ ఉద్యోగుల వేరియబుల్ చెల్లింపుల్లో 20 శాతం నుంచి 40 శాతం వరకు కోత విధించింది. ఉద్యోగి పనితీరు ఆధారంగా ఈ వేరియబుల్ చెల్లింపులు జరుపుతుంటుంది సంస్థ. వరుసగా రెండు త్రైమాసికాలుగా సిబ్బంది మెరుగైన పనితీరు కనబరిచినిప్పటికీ వేరియబుల్ చెల్లింపుల్లో కోత విధించడం విశేషం. మొత్తం ఉద్యోగుల్లో 70 శాతం మందికి 100 శాతం వేరియబుల్ చెల్లింపులు జరిపినట్లు కంపెనీ వర్గాలు సూచనప్రాయంగా వెల్లడించాయి. కానీ, కొత్త పెట్టిన వారిలో సీనియర్ ఉద్యోగులు ఎక్కువగా ఉన్నట్లు తెలిపింది. ఉద్యోగులకు కార్యాలయాలకు రప్పించడంలో భాగంగా టీసీఎస్ వేరియబుల్ పే నిబంధన ల్లో గతేడాది మార్పులు చేసిన విషయం తెలిసిందే. వేరియబుల్ పేను ఆఫీస్ హాజరు తో ముడిపెట్టింది. ఎవరైతే 60 శాతం కంటే తక్కువ ఆఫీస్‌కు హాజరవుతారో వారికి ఎలాంటి చెల్లింపులు ఉండవని స్పష్టంచేసింది. 60-75 శాతం ఉన్నవారికి 50 శాతం, 75-85 శాతం ఉన్నవారికి 75 శాతం, 85 శాతం కంటే ఎక్కువ హాజరుంటేనే వేరియబుల్ అందుకునేందుకు అర్హులుగా పేర్కొంది.



# మరొక చిత్రం కోసం

నందమూరి వారసుడు మోక్షజ్ఞ కెమెరా ముందుకు రావడమే మిగిలింది. ఇక ఆయనతో వరుసగా సినిమాలు రూపొందించేందుకు దర్శక నిర్మాతలు ప్రణాళికలు సిద్ధం చేశారు. మోక్షజ్ఞ తొలి చిత్రం ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. త్వరలోనే ఆ చిత్రం పట్టాలెక్కనుంది. బాలకృష్ణ తన వారసుడి కోసం స్వయంగా మెగాఫోన్ పట్టి 'ఆదిత్య 999 మ్యాక్స్' తీయడానికీ రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఇవి కాకుండా, మరో చిత్రం కోసం సన్నాహాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మోక్షజ్ఞ - వెంకీ అట్లూరి కలయికలో సినిమాని నిర్మించనుంది. నిర్మాత సూర్యదేవర నాగవంశీ అధికారికంగా ఈ విషయాన్ని వెల్లడించారు.

# రామోజీ ఫిల్మ్ సిటీలో కూలీ యాక్షన్

త్వరలో 'కూలీ' సినిమాతో తెరపైకి రావడానికి సన్నద్ధమవుతున్నారు అగ్రకథానాయకుడు రజనీకాంత్. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని లోకేశ్ కనగరాజ్ తెరకెక్కిస్తున్నారు. యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతున్న ఈ చిత్రంలో నాగార్జున, సత్యరాజ్, శ్రుతిహాసన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇందులో భాగంగా రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ సినిమాకి కీలకమైన యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. శ్రుతిహాసన్‌తో పాటు జూనియర్ ఆర్టిస్టులపై ఈ సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. కళానిధి మారన్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ కథానాయకుడు ఆమిర్ ఖాన్ అతిథి పాత్రలో మెరవనున్నారు.







# థ్రిల్ పంచిన 'ముంజ్యా'..

ఎలాంటి అంచనాలు లేకుండా.. చిన్న చిత్రంగా విడుదలై ఈ ఏడాది బాక్సాఫీసు వద్ద కాసుల వర్షాన్ని కురిపించిన సినిమాల్లో 'ముంజ్యా' ఒకటి. ఆదిత్య సర్పోత్దార్ తెరకెక్కించిన ఈ చిత్రంలో బాలీవుడ్ కథానాయిక శార్వరీ వాఘ్, అభయ్ వర్మ, సత్యరాజ్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఇందులో శార్వరీ తనలోని మరో కోణాన్ని తెరపై ఆవిష్కరించి ప్రశంసలు అందుకుంది. సుమారు రూ.30కోట్ల బడ్జెట్‌తో తీసిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.130కోట్లు వసూళ్లు చేసింది.

# నవీన్ పొలిశెట్టి ఈజ్ బ్యాక్.. పొట్టచెక్కలయ్యేలా 'అనగనగా ఒకరాజు' టీజర్..

తెలుగు ప్రేక్షకులకు ఇష్టమైన హీరో నవీన్ పోలిశెట్టి. టాలీవుడ్ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. జాతిరత్నాలు సినిమాతో తెలుగు అడియన్స్ కు దగ్గరైన నవీన్.. ఆ తర్వాత వరుస సినిమాలు అనౌన్స్ చేశాడు. కొన్నాళ్ల క్రితం మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చిన నవీన్.. ఇప్పుడు అనగనగా ఒకరాజు సినిమాతో అలరించనున్నాడు. డైరెక్టర్ అనుదీప్ కెవి తెరకెక్కించిన జాతిరత్నాలు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యాడు హీరో నవీన్ పొలిశెట్టి. అప్పటివరకు కొన్ని సినిమాల్లో ముఖ్య పాత్రలలో కనిపించిన నవీన్.. ఈ సినిమాతో హీరోగా మారాడు. కామెడీ నేపథ్యంలో వచ్చిన ఈ సినిమాలో తనదైన నటనతో కడుపుబ్బా నవ్వించాడు. ఆ తర్వాత మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి మూవీతో మరోసారి అడియన్స్ ముందుకు వచ్చాడు. ఇందులో నవీన్ జోడిగా అనుష్క నటించిన సంగతి తెలిసిందే. ఈ సినిమా సైతం పాజిటివ్ రెస్పాన్స్ అందుకుంది.






# చేసిన సినిమాలన్ని ఫ్లాప్.. అయినా తగ్గని క్రేజ్..

కేతిక శర్మ 2021లో విడుదలైన రొమాంటిక్ సినిమాతో హీరోయిన్ గా తెలుగు తెరకు పరిచయం అయ్యింది. ఆకాష్ పూరి జోడిగా నటించి మెప్పించింది. ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. ఆతర్వాత లక్ష్య అనే సినిమాలో నటించినప్పటికీ ఆ మూవీ నిరాశపరిచింది. వైష్ణవ్ తేజ్ తో రంగ రంగ వైభవంగా, అలాగే పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ హీరోగా నటించిన బ్రో సినిమాలో నటించింది. వైష్ణవ్ తేజ్‌తో రంగ రంగ వైభవంగా, అలాగే పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ హీరోగా నటించిన బ్రో సినిమాలో నటించింది.



# నార్త్ మీద జాన్వీ ఫోకస్ తగ్గించారా ?

జాన్వీ కపూర్ నార్త్ మీద ఫోకస్ తగ్గించారా? లేకుంటే పూర్తిగా సినిమాలే తగ్గిస్తున్నారా? ఈ విషయం మీదే డిబేట్ జరుగుతోంది నార్త్ సర్కిల్స్ లో. ఆఫ్టర్ దేవర జాన్వీ వే ఆఫ్ థింకింగ్‌లో మార్పు వచ్చిందా? దక్షిణాది సినిమాలతోనే వరల్డ్ ఫేమస్ కావాలని ఫిక్సయిపోయారా? కమాన్ లెట్స్ వాచ్... తంగం కేరక్టర్‌తో సౌత్ జనాలకు హలో చెప్పేశారు అతిలోక సుందరి శ్రీదేవి తనయ జాన్వీ కపూర్. తంగం కేరక్టర్‌తో సౌత్ జనాలకు హలో చెప్పేశారు అతిలోక సుందరి శ్రీదేవి తనయ జాన్వీ కపూర్. ఈ సినిమా 500 కోట్లు మార్కు దాటడంతో పాటు జాన్వీలోని గ్లామర్ ప్లస్ పెర్ఫార్మెన్స్ యాంగిల్స్ ని సౌత్ ఆడియన్స్ కి స్పెషల్‌గా పరిచయం చేసింది. దేవర తర్వాత నార్త్ అండ్ సౌత్ లో సైలెన్స్ మెయింటెయిన్ చేస్తున్నారు జాన్వీ. లేటెస్ట్ గా ఆమె నటిస్తున్న పరమసుందరి గ్లింప్స్ వచ్చేసింది. సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి ఆమె యాక్ట్ చేసిన పరమసుందరి వచ్చే ఏడాది జులై 25న విడుదల కానుంది.



# తెలంగాణ కథలతో కనెక్ట్ అవుతున్న సాయిపల్లవి

సాయిపల్లవికి, తెలంగాణ ప్రాంతానికి ఏదో తెలియని లింక్ ఉంది. లేకుంటే, తెలంగాణకు సంబంధించిన పాత్రలన్నీ ఆమెను వెతుక్కుంటూ వెళ్లడం ఏంటనే మాట చాలా సార్లు విన్నాం. లేటెస్ట్ గా పల్లవి మరోసారి తెలంగాణ ప్రాంతానికి చెందిన స్టోరీకి సిగ్నల్స్ ఇచ్చేసినట్టు తెలుస్తోంది. ఫిదా సినిమాతోనే జనాలను మెప్పించారు సాయిపల్లవి. ఆ సినిమాలో ఆమె తెలంగాణ శ్లాంగ్ మాట్లాడుతుంటే ఫిదా అయిపోయారు జనాలు. ఫిదా సినిమాతోనే జనాలను మెప్పించారు సాయిపల్లవి. ఆ సినిమాలో ఆమె తెలంగాణ శ్లాంగ్ మాట్లాడుతుంటే ఫిదా అయిపోయారు జనాలు. పక్కా తెలంగాణ పల్లె పిల్లగా ఆమె నటనను చూసి భానుమతి నిజంగానే సింగిల్ పీస్ అనుకున్నారు. రానాతో నటించిన విరాటపర్వంలోనూ తెలంగాణ యాసను ఇరగదీశారు సాయిపల్లవి. రవన్నను వెతుక్కుంటూ వెళ్లే అమ్మాయిగా సూపర్బ్ అనిపించుకున్నారు. నచ్చినవాడి కోసం ఊరూ వాడా దాటి వెళ్లిన ఆమె కేరక్టర్ ఇంకా జనాల గుండెల్లో మెదులుతూనే ఉంది. కొంతకాలంగా సినిమాలకు కాస్త దూరంగానే ఉన్న పల్లవి రీసెంట్‌గా అమరన్‌తో సందడి చేశారు.